www.prajasakti.com
ప్రజాశక్తి
శుక్రవారం 7 జూన్ 2024
5
తిరుపతి



శ్రీవారి మొక్కు తీర్చుకున్న రాజు యాదవ్

ప్రజాశక్తి -తిరుమల

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేయనుండడంతో తిరుమల టిడిపి అధ్యక్షుడు సుద్దాల రాజు యాదవ్ ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామికి 501 టెంకాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా రాజు యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి గా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేయాలని ఆ దేవ దేవుడికి మొక్కుకున్నామని అన్నారు. అందులో భాగంగా గురువారం పలువురు టిడిపి నాయకులతో కలసి అఖిలాండం వద్ద 501 టెంకాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో శివ షణ్ముగం, దేవరాజు, ఆనంద్ బాబు, బాలాజీ, విశ్వనాథం, పవన్ తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేషన్‌లో సీన్ 'రివర్స్'

వైసిపి కార్పొరేటర్లు 'కూటమి' వైపు / 'అన్నా' కుటుంబానికే 'ఆ పదవి' / మేయర్ శిరీషకు పదవీ గండం

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడింది. తిరుపతి కార్పొరేషన్‌లో పెద్దఎత్తున మార్పులు చేర్పులు జరగనున్నాయి. ప్రస్తుతం ఉన్న వైసిపి కార్పొరేటర్లలో కొంతమంది 'కూటమి' పార్టీలలో చేరితే మేయర్ శిరీష పదవికి గండం ఏర్పడనుంది.. అలాగే డిప్యూటీ మేయర్లుగా ఉన్న భూమన అభినయ్‌రెడ్డి, ముద్రనారాయణల పరిస్థితీ అంతే. మేయర్ పదవిని ఎప్పటినుంచో ఆశించి భంగపడిన 'అన్నా' కుటుంబానికే ఇస్తారని చర్చ నడుస్తోంది. ఈ నేపథ్యంలో తెరవెనుక రాజకీయ పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి.

తిరుపతిలో కూటమి తరపున జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు గెలుపొందారు. తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో మూడు సంవత్సరాల క్రితం వైసీపీ జెండా ఎగురవేశారు. 50 డివిజన్లకు గాను 49 డివిజన్లకు ఎన్నికలు జరిగాయి. వైసిపి కార్పొరేటర్లు 48 మంది గెలుపొందారు. అందులో 22 మంది ఏకగ్రీవమయ్యారు. టిడిపి నుంచి ఆర్సి మునికష్ణ 35 డివిజన్ కార్పొరేటర్ గా గెలుపొందారు. ఏడవ డివిజన్ ఎన్నికలు జరగక పోవడంతో కోర్టులో కేసు నడుస్తోంది. ప్రస్తుతం వైసిపి కార్పొరేటర్లు కూటమి పార్టీలో చేరేందుకు చర్చలు జరుగుతున్నట్లు తెలుస్తుంది. వైసీపీ పార్టీలోనే ఉంటే తమ డివిజన్లో అభివద్ధి పనులు ఆగిపోతాయనే భయంతో చాలామంది కార్పొరేటర్లు టిడిపి, జనసేన పార్టీల్లో చేరేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. ఇప్పటికే తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులుతో కొంతమంది కార్పొరేటర్లు సంప్రదింపులు చేస్తున్నట్లు సమాచారం. మరి కొంతమంది వైసీపీ కార్పొరేటర్లు టిడిపి నేతలతో సంప్రదింపులు జరిపినట్టు తెలుస్తోంది. త్వరలోనే కార్పొరేటర్లు కూటమి పార్టీలో చేరేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. దీనికి కూటమి నేతలు కూడా అంగీకరించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్‌లో వైసీపీ పార్టీకి చెందిన ఇద్దరు కార్పొరేటర్లు అన్న అనిత యాదవ్, అన్న సంధ్య యాదవ్ అసెంబ్లీ ఎన్నికల ముందే టిడిపిలో చేరిపోయారు. దాంతోపాటు 30 ,31 వ డివిజన్ వైసిపి కార్పొరేటర్లు రేవతి ,ప్రసన్న ఇద్దరు జనసేన పార్టీలో చేరారు. ప్రస్తుతం తిరుపతి కార్పొరేషన్ లో జనసేన టిడిపి కలిపి ఐదు మంది కార్పొరేటర్లు ఉన్నారు. మేయర్ పదవి దక్కించుకోవాలంటే మరో 21మంది కార్పొరేటర్లు కావలసి ఉంది. వైసీపీలో ఉన్న చాలామంది కార్పొరేటర్లు టిడిపి, జనసేన, బిజెపి చేరేందుకు సిద్ధమవుతుండడంతో ప్రస్తుతం మేయర్ డాక్టర్ శిరీష పదవీ గండం ఎదుర్కోనున్నారు. ఇప్పటికే 10 మంది పైగా కార్పొరేటర్లు కూటమి పార్టీలో చేరేందుకు ముహూర్తం కూడా ఖరారు అయినట్టు తెలుస్తోంది. అయితే రాష్ట్రంలో ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేయాల్సి ఉంది. దీనికితోడు మంత్రివర్గం బాధ్యతలు తీసుకోవాల్సి ఉంది. ఆ తరువాత వైసిపి కార్పొరేటర్లను కూటమి పార్టీలో చేర్చుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇలా ఉండగా మేయర్ డాక్టర్ శిరీష తోపాటు డిప్యూటీ మేయర్లైన భూమన అభినయ్ రెడ్డి, ముద్ర నారాయణ పదవులు గండం ఎదుర్కోవాల్సి ఉంటుంది. వైసిపి పార్టీకి చెందిన కొంతమంది కార్పొరేటర్ లు అధికార పార్టీతో విసిగిపోయారు. వారి వారి డివిజన్లో జరిగే అభివద్ధి పనులు చేసుకోవడానికి స్వేచ్ఛ లేకపోవడంతో చాలామంది కార్పొరేటర్లు అప్పటి ఎమ్మెల్యే పై వ్యతిరేకత వ్యక్తం చేయలేని పరిస్థితి ఉండేది. గత మూడు సంవత్సరాల నుంచి తమ డివిజన్లో అభివద్ధి పనులు ఏకపక్షంగా జరిగేదని తమ సొంత నిర్ణయాలతో అభివద్ధి పనులు చేసే వారు కాదని కొంతమంది వైసిపి కార్పొరేటర్లు ఆరోపించారు.

భంగపడ్డ 'అన్నా' కుటుంబం

తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పదవిని 'అన్న' కుటుంబ సభ్యులు 2021 లో ఆశించి భంగపడ్డారు. అన్న రామచంద్ర కుటుంబ సభ్యులకు మేయర్ పదవి ఇస్తామని అప్పటి తాజా మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి హామీ ఇచ్చారని వైసీపీ పార్టీని వీడే సమయంలో అన్న రామచంద్ర యాదవ్ పత్రికల సమక్షంలో ఆరోపించిన విషయం తెలిసిందే. మేయర్ పదవి ఇవ్వకుండా తమ ఇంట్లో ఇద్దరికీ కార్పొరేట్ సీట్లు ఇచ్చారు. అయితే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో అన్న రామచంద్ర కుటుంబ సభ్యులకు మేయర్ పదవి ఇవ్వకుండా డాక్టర్ శిరీష కు మేయర్ పదవి కట్టబెట్టారు. అప్పటినుంచి వైసిపి పార్టీ పట్ల అన్న కుటుంబ సభ్యులు నిరుత్సాహంతో ఉన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడక ముందు అన్న కుటుంబ సభ్యులు టిడిపిలో చేరిపోయారు. ప్రస్తుతం వైసీపీ కార్పొరేటర్లను కూటమి పార్టీలో చేరితే అన్న రామచంద్ర కుటుంబ సభ్యులకు మేయర్ పదవి ఇచ్చే అవకాశం ఉందని నగరంలో చర్చ జరుగుతోంది. అన్నా రామచంద్ర యాదవ్ కుటుంబ సభ్యులతో కొంతమంది వైసిపి కార్పొరేటర్లు టచ్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా జరిగిన రాజకీయ మార్పులతో తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పదవికి డాక్టర్ శిరీష గండం ఎదుర్కోవాల్సి ఉంటుంది.

ఆ ముగ్గురికీ క్యాబినెట్‌లో చోటు...?

ఎన్.అమరనాథరెడ్డి, పలమనేరు

కలికిరి మురళీమోహన్, పూతలపట్టు

బొజ్జల సుధీర్‌రెడ్డి, శ్రీకాళహస్తి

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

కూటమి ఊహించని విధంగా సీట్లు సాధించడంతో చిత్తూరు జిల్లా పలమనేరు నియోజకవర్గం నుంచి గెలుపొందిన మాజీ మంత్రి అమరనాథరెడ్డికి మంత్రి పదవి ఇచ్చే అవకాశం కనిపిస్తోంది. అదే జిల్లాలో కుప్పం నుంచి 48వేల మెజార్టీతో గెలుపొందిన నారా చంద్రబాబునాయుడు మళ్లీ ముఖ్యమంత్రిగా ఈనెల 12న ప్రమాణ స్వీకారం చేయనున్నారు. సామాజిక సమీకరణల నేపథ్యంలో అమరనాథరెడ్డికి అవకాశం కనిపిస్తోంది. చిత్తూరు జిల్లాలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో టిడిపి నుంచి గెలుపొందిన వారిలో 'రెడ్డి' సామాజిక వర్గం అమరనాథరెడ్డే. గతంలో ఆయన పరిశ్రమల శాఖలో పనిచేశారు. ముఖ్యంగా నారా లోకేష్ జరిపిన యువగళం పాదయాత్రలో రాయలసీమ జిల్లాలో అమరనాథరెడ్డి వెన్నుదన్నుగా నిలిచారు. నారా లోకేష్ సైతం టిడిపి అధికారంలోకి వస్తే అమరనాథరెడ్డికి కీలకమైన మంత్రి పదవి ఇస్తామని హామీ ఇచ్చారు. పెద్దిరెడ్డి కుటుంబాన్ని ధీటుగా ఎదుర్కొన్న వారిలో అమరనాథరెడ్డి ఒకరు. ఈ నేపథ్యంలో మంత్రి పదవి గ్యారంటీగా ఇస్తారని చర్చ నడుస్తోంది. అలాగే చిత్తూరు జిల్లాలోనే ఎస్‌సి సామాజిక వర్గానికి ఇచ్చే అవకాశం లేకపోలేదు. జీడీనెల్లూరు నుంచి థామస్, పూతలపట్టు నుంచి డాక్టర్ మురళీమోహన్ గెలుపొందారు. వీరిద్దరిలో ఒకరికి మంత్రి పదవి ఇచ్చే అవకాశం ఉంది. పేదరికం, సామాన్యుని జీవితం నుంచి జర్నలిస్టుగా ఎదిగిన డాక్టర్ కలికిరి మురళీమోహన్‌కే ఇచ్చే అవకాశం కనిపిస్తోంది. నగరి నుంచి గెలుపొందిన గాలి భానుప్రకాష్, గురజాల జగన్మోహన్ ఇద్దరూ 'కమ్మ' సామాజికవర్గానికి చెందిన వారు కావడంతో వీరికి అవకాశం లేదు.

తిరుపతి జిల్లాలో బొజ్జల సుధీర్‌కు

తిరుపతి జిల్లాలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. సూళ్లూరుపేట, గూడూరు, సత్యవేడు ఎస్సీ రిజర్వుడ్. ఈ మూడు చోట్ల నెలవల విజయశ్రీ, పాశిం సునీల్‌కుమార్, ఆదిమూలం విజయం సాధించారు. తిరుపతి జిల్లాలో ఎస్సీ సామాజికవర్గానికి మంత్రి పదవి లభిస్తే కోనేటి ఆదిమూలం, పాశిం సునీల్‌కుమార్‌లకు అవకాశాలు ఉన్నాయి. నెలవల విజయశ్రీ తొలిసారి ఎంఎల్ఎ కావడంతో ఆమెకు ఇవ్వకపోవచ్చు. చంద్రగిరి పులివర్తి నాని కమ్మ సామాజికవర్గం కావడం,జనసేన తిరుపతి ఎంఎల్ఎ ఆరణి శ్రీనివాసులు గెలుపొందడంతో టిటిడికి సంబంధించిన బోర్డు ఛైర్మన్ కొణిదెల నాగబాబుకు ఇస్తే ఆ పార్టీకి మంత్రి పదవి ఇవ్వకపోవచ్చు. తిరుపతి ఎంఎల్ఎ టిటిడి ఎక్స్‌అఫిషియో సభ్యులుగా ఆరణి శ్రీనివాసులుకు అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో 'రెడ్డి' సామాజికవర్గం నుంచి మాజీ మంత్రి బొజ్జల గోపాలక్రిష్ణారెడ్డి తనయుడు బొజ్జల సుధీర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలవడంతో మంత్రి పదవి వచ్చే అవకాశం కనిపిస్తోంది. అలాగే టిటిడి అవినీతి అక్రమాలపై ఎక్కువ పోరాటం చేసిన కాంగ్రెస్ నుంచి ఇటీవలే బిజెపి తీర్థం పుచ్చుకున్న నవీన్‌కుమార్‌రెడ్డికి టిటిడి బోర్డులో ఛాన్స్ ఇచ్చే అవకాశం ఉంది.

నందిమంగళం దళితవాడలో మెడికల్ క్యాంపు నిర్వహించాలి : సిపిఎం

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్

పురపాలక సంఘం పరిధిలోని నందిమంగళం దళితవాడలో తాగునీరు కలుషితమై వాంతులు, విరేచనాలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, అధికారులు స్పందించి మెడికల్ క్యాంపు నిర్వహించాలని సిపిఎం డివిజన్ నాయకులు వెంకటేష్ మున్సిపల్ మేనేజర్‌కు వినతిపత్రం అందించారు. మురుగుకాల్వలు శుభ్రం చేయాలని, శుభ్రమైన తాగునీటిని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు విజయ్, సుబ్రమణ్యం పిళ్లై, శివ, వెంకటేష్ పాల్గొన్నారు.

చంద్రబాబు ఆదర్శం : పులివర్తి నాని

ప్రజాశక్తి - రామచంద్రాపురం

కాబోయే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడును గురువారం మంగళగిరిలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, ఆయన తనయుడు పులివర్తి వినీల్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఏపీ ఎన్నికల్లో సంచలన విజయంతో చరిత్ర సష్టించిన విజనరీ లీడర్ చంద్రబాబు నాయుడు అని పులివర్తి నాని పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు దేశానికి ఈ-గవర్నెన్స్ పరిచయం చేశారని, డిజిటలైజేషన్ కు ఆద్యుడని పేర్కొన్నారు. ఐటీ విషయంలో ఏమి చేశారో, ఆయన ఘనత ఏమిటో ప్రపంచానికి తెలుసునని పేర్కొన్నారు. ఆయన ఆశీస్సులతో చంద్రగిరి అభివద్ధికి కషి చేస్తానని పులివర్తి నాని అన్నారు. 30 ఏళ్ల తర్వాత చంద్రగిరిలో టీడీపీ జెండా ఎగురవేసిన పులివర్తి నానిని చంద్రబాబు అభినందించారు.

నారా లోకేష్‌తో ఎమ్మెల్యే పులివర్తి నాని

ప్రజాశక్తి -రామచంద్రపురం

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అమరావతిలో కలిశారు. మంగళగిరి నుంచి భారీ మెజార్టీతో గెలిచిన లోకేష్‌ను పులివర్తి నాని, ఆయన తనయుడు పులివర్తి వినీల్ పుష్పగుచ్ఛం అందజేసి దుశ్శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. 30 ఏళ్ల తర్వాత రికార్డు మెజార్టీ సాధించి చరిత్ర సష్టించిన పులివర్తి నానిని నారా లోకేష్ అభినందించారు. ప్రాణాలు పణంగా పెట్టి పోరాడి విజయం సాధించావని కితాబిచ్చారు. చంద్రగిరి అభివద్ధికి అన్ని విధాలా ప్రభుత్వం సహకరిస్తుందని నారా లోకేష్ పులివర్తి నానికి భరోసా ఇచ్చారు.

టీటీడీ ఈవో ధర్మారెడ్డి పాస్‌పోర్ట్ సీజ్ చెయ్యండి : జనసేన

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

టిటిడి ఈఓ ధర్మారెడ్డి పాస్పోర్టును వెంటనే సీజ్ చేయాలని, అతను దేశం వదిలి పారిపోకుండా లుక్ అవుట్ నోటీసులు ఇవ్వాలని తిరుపతిలో సిఐడి అధికారులకు జనసేన పార్టీ ఇన్చార్జ్ కిరణ్ రాయల్ ఫిర్యాదు చేశారు. స్థానిక పద్మావతి పురం లోని సిఐడి కార్యాలయంలో గురువారం వారు మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం ఈఓ గా గత ఐదు సంవత్సరాలుగా ఎలాంటి అర్హత లేకపోయినా, ఐ.ఏ.ఎస్. కాకపోయినా, గత అధికార పార్టీ అండదండలతో తి.తి.దే. తిరుమలలో ఈఓ గా వుండి అనేక అవినీతి కార్యక్రమాలకు ఈవో ధర్మారెడ్డి పాల్పడ్డారన్నారు. తిరుమలలో స్వామివారి నగలు, ఆభరణాలు, శ్రీవాణి ట్రస్టుకు సంబంధించిన ఎన్నో అవినీతి కుంభకోణాలు చేసి, టీటీడీ నిధులలో ఎన్నో గోల్మాల్ చేసి, భక్తులు శ్రీవారికి సమర్పించిన హుండీ కానుకలపై సరైన లెక్కలు చూపకుండా, ఈరోజు

ప్రభుత్వం మారగానే సెలవు పెట్టి దేశం వదిలి వెళ్లిపోవడానికి ప్రయత్నిస్తున్నాడని విమర్శించారు. ధర్మారెడ్డి అవినీతి లెక్కలు చాలా తేలాల్సి ఉందని, ఆయన విదేశాలకు పారిపోకుండా చర్యలు తీసుకోవాలన్నారు. టీటీడీ ఈవో ధర్మారెడ్డి పాస్ పోర్ట్ సీజ్ చేసి, లుక్ అవుట్ నోటీసులు ఇవ్వాలని, తిరుమల టోల్ గేట్ వద్ద నిఘా పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నేతలు రాజారెడ్డి, సుభాషిని, సుమన్ బాబు, మునస్వామి, కిషోర్, ఆది, సాయి, పురుషోత్తం, రాజేంద్ర, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

ఎన్వీ ప్రసాద్‌ను కలిసిన ఆర్కాట్ కృష్ణప్రసాద్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

గురువారం ఉదయం 11 గంటలకు తిరుపతి జయశ్యాం థియేటర్‌లోని కార్యాలయంలో ప్రముఖ నిర్మాత ఎన్వీ ప్రసాద్‌ను రాష్ట్ర బలిజసేన నాయకులు, జనసేన నాయకులు ఆర్కాట్ కష్ణప్రసాద్ మర్యాదపూర్వకంగా కలసి ఎన్నికలలో విజయం సాధించినందుకు పరస్పరం కతజ్ఞతలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఆర్కాట్ కష్ణప్రసాద్ మాట్లాడుతూ ఎన్నికల ఫలితాలలో కూటమి విజయదుంధిబి మోగించిందని, ముఖ్యంగా తిరుపతిలో అరణి శ్రీనివాసులుకి అధిక మెజారిటీ రావడానికి అన్ని వర్గాలు కషిచేశాయని, అందులో ముఖ్యపాత్రను ఎన్వీ ప్రసాద్ పోషించడం ఆనందంగా ఉందని తెలిపారు. బలిజసేన కార్యవర్గం ఎన్వీ ప్రసాద్‌కు పుష్పగుచ్ఛం అందించి వెంకన్న ప్రతిమను బహుకరించారు. ఈ కార్యక్రమంలో జనసేన, బలిజసేన నాయకులు బెల్లంకొండ సురేష్, చేరుకుల నీలాద్రి, సురేష్, బాసికర్ల రఘు, వినయ్ పాల్గొన్నారు.

అక్రమ దర్శనాలపై చర్యలు తీసుకోవాలి : డాక్టర్ ఉమేష్‌రావు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

పవిత్రమైన శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆచార వ్యవహారాలను, సంప్రదాయాలను పక్కనబెట్టి, నిబంధనలకు విరుద్ధంగా అక్రమ దర్శనాలు చేయించిన మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన రెడ్డిపై, అందుకు సహకరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని టీడీపీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం. ఉమేష్ రావు బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఆర్థిక వ్యవహారాలపై అకౌంటింగ్, ఆర్థిక రంగ నిపుణుల చేత సమగ్ర విచారణ జరిపి, అక్రమాలను వెలుగులోకి తీసుకువచ్చి, దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యేగా నూతనంగా ఎన్నికైన బొజ్జల వెంకట సుధీర్

రెడ్డికి ఉమేష్ విజ్ఞప్తి చేశారు. అక్రమ ఉద్యోగ నియామకాలను రద్దు చేసి, సంబంధిత అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకొని ఆలయ ప్రతిష్ఠను కాపాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ బిసి విభాగం నాయకులు బీమాల భాస్కర్ ముదిరాజ్, మునిరాజా యాదవ్, చిల్లకూరు మణి, శివ, నాగరాజు, చలపతి తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యం ముందు లక్ష సవాళ్లను ఎదుర్కొన్న లోకేష్

ప్రజాశక్తి రామచంద్రపురం(తిరుపతి రూరల్)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో హాట్ సీట్ మంగళగిరి నియోజకవర్గం. మంగళగిరి నియోజకవర్గంలో భారీ మెజారిటీతో నారా లోకేష్ ఘన విజయం సాధించారని రాష్ట్ర ఒబిసి ఫోరం కన్వీనర్ బడి సుధాయాదవ్ అన్నారు. గురువారం మంగళగిరిలో నారా లోకేష్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బడి సుధాయాదవ్ మాట్లాడుతూ 2019 ఎన్నికలలో మంగళగిరి నియోజకవర్గం నుండి పోటీ చేసి ఓటమి పాలైన లోకేష్, నాటి ఓటమి తర్వాత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి అనేకమార్లు అవమానాలను ఎదుర్కొన్నారు. యువగళం పాదయాత్రలో అడుగడుగునా అడ్డంకులు సష్టించినా, తండ్రిని అన్యాయంగా అరెస్ట్ చేసి జైలుకు పంపినా, ఆయన లక్ష్యం ముందు లక్ష సవాళ్లు ఉన్నా లెక్క చేయలేదన్నారు.

చంద్రగిరిలో ఎస్పీ తనిఖీలు

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు చంద్రగిరి సబ్ డివిజన్, చంద్రగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక గ్రామాలైన కొటాల, కూచువారిపల్లి, రంగంపేట, శేషాపురం, కందుల వారి పల్లి, చిన్న రామాపురం, భీమవరం గ్రామాలను గురువారం సందర్శించారు. ఈ గ్రామాల్లో వున్న పోలీస్ పికెట్లను తనిఖీ చేస్తూ విధి నిర్వహణలో ఉన్న పోలీసు సిబ్బందితో జిల్లా ఎస్పీ ముచ్చటించారు. ఏమైనా అనుమానాస్పదంగా అనిపిస్తే వెంటనే పై అధికారులకు సమాచారం అందజేయాలని సూచనలిస్తూ, అప్రమత్తం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి కులశేఖర్, ఏఆర్ డిఎస్పి రవీంద్ర రెడ్డి, చంద్రగిరి సీఐ రామయ్య, ఎస్సై అనిత,పాల్గొన్నారు.

పోలీసులు ఫ్లాగ్ మార్చ్

ఎలక్షన్ కౌంటింగ్ అనంతరం జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు రేణిగుంట అర్బన్ పోలీసులు సమస్యాత్మక ప్రాంతాలలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఎన్నికల కౌంటింగ్ అనంతరం శాంతి భద్రతల సమస్యలు ఉత్పన్నం కాకుండా ముందస్తుగా నిలువరించాలనే ముఖ్య ఉద్దేశంతో జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు రేణిగుంట సబ్ డివిజన్, రేణిగుంట అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలోగుట్ట వారిపల్లి, సుబ్బయ్య గుంట,కుమ్మరపల్లి కరకంబాడి గ్రామలలో పరిసర ప్రాంతాలలో సీఐ మల్లికార్జున ఆధ్వర్యంలో గురువారం ఉదయం పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.

16న యుపిఎస్సి సివిల్స్ ప్రిలిమ్స్ పరీక్ష

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

ఈనెల 16వ తేదీన నిర్వహించనున్న యుపిఎస్సి సివిల్స్ ప్రిలిమ్స్ పరీక్షల నిర్వహణ కోసం అన్ని చర్యలు తీసుకుంటామని యూపీఎస్సీ అధికారులకు జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్ వివరించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ నందలి డిఆర్ఓ ఛాంబర్ నుండి ఈ నెల 16 న జరగనున్న యుపిఎస్సి సివిల్స్ ప్రిలిమ్స్ పరీక్షల నిర్వహణపై యుపిఎస్‌సి అధికారులు నిర్వహించిన గూగుల్ మీట్‌కు హాజరయ్యారు. ఈ సందర్భంగా యుపీఎస్సీ అధికారులు మాట్లాడుతూ ఈనెల 16 వ తేదీన యుపిఎస్సి సివిల్స్ ప్రిలిమ్స్ పరీక్ష జరగనున్న నేపథ్యంలో ఇందుకు సంబందించిన ఏర్పాట్లను సంబందిత అధికారులు పూర్తి చేయాలని అన్నారు. డి ఆర్ ఓ వివరిస్తూ ఈ పరీక్షకు తిరుపతి జిల్లాలో 11 సెంటర్లు కేటాయించడం జరిగిందని, మొత్తం 5518

మంది అభ్యర్థులు హాజరు కానున్నారని తెలిపారు. 11 మంది తహాశీల్దార్లను లైజన్ అధికారులుగా ఏర్పాటు చేశామన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు, 144 సెక్షన్ అమలు, మెడికల్ క్యాంపులు, నిరంతర విద్యుత్, తాగు నీరు, విద్యార్థులను పరీక్షా కేంద్రాలకు తీసుకుని వెళ్ళేందుకు బస్సులు ఏర్పాటు, తదితర ఏర్పాట్లు చేయనున్నామని వివరించారు.

తిరుపతి జిల్లాలో కుంభవర్షం

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

తిరుపతి జిల్లాలో నైరుతి రుతుపవనాల ప్రభావంతో గత రెండు రోజులుగా వర్షాలు కురుస్తున్నాయి. పలు మండలాల్లో వాతావరణం చల్లబడింది. మొన్నటి వరకు 40 నుంచి 43 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కావడంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అయ్యారు. నైరుతి రుతుపవనాల ప్రభావం వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. తిరుపతి జిల్లాలోని వడమాల పేట మండలంలో అత్యధికంగా 84.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయ్యింది. తిరుపతి అర్బన్ 62.2 మిల్లీమీటర్, సూళ్లూరుపేట 55. 4, నారాయణవనం 52.8, దొరవారి సత్రం 43.6, కేవీబి పురం 40.4, తిరుపతి రూరల్ 36.2, రామచంద్రపురం 34.2, పుత్తూరు 33.8, బాలాయపల్లి 33.8, రేణిగుంట 32.4, గూడూర్ 32.2, చిన్న గొట్టిగల్లు 29.8, పెళ్లకూరు 26.4, చంద్రగిరి 22.2, పిచ్చాటూరు 21.4, వాకాడు 20.4, ఎర్ర వారి పాలెం 20.4, ఓజిలి 17.6, చిట్టమూరు 15.8, తొట్టంబేడు 15.0, శ్రీకాళహస్తి 14.2, నాయుడుపేట 13.8, చిల్లకూరు 11.2, పాకాల 9.2, కోట 8.4, వెంకటగిరి 6.2, బిఎన్ కండ్రిగ 6.2, ఏర్పేడు 5.2, డక్కిలి 4.2, తడ 2.8, వరదయ్యపాలెం 1.2 అత్యల్ప వర్షపాతం నమోదయింది

జగన్‌ను కలిసిన ఎంపి డాక్టర్ గురుమూర్తి

ప్రజాశక్తి -తిరుపతి టౌన్ తిరుపతి ఎంపీ డాక్టర్ గురుమూర్తి గురువారం విజయవాడలో మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. తిరుపతి ఎంపీ డాక్టర్ గురుమూర్తి రెండోసారి ఎంపీగా గెలుపొందారు. ప్రజా సమస్యలపై రాజీ లేని పోరాటం చేయాలని జగన్ ఎంపీ డాక్టర్ గురుమూర్తికి సూచించారు.

ఏపీ సీఎంఎఫ్ జిల్లా కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ మేనేజ్మెంట్ నేచురల్ ఫామింగ్ (ఏపీసీఎంఎఫ్) సిఐటియు అనుబంధం చిత్తూరు జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తిరుపతి యూత్ హాస్టల్‌లో గురువారం తిరుపతి జిల్లా సర్వ సభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సిఐటియు జిల్లా అధ్యక్షులు జి. బాలసుబ్రమణ్యం, జిల్లా నాయకులు పి. మునిరాజా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు ఐక్యంగా ఉండాలని, కార్మిక సమస్యలను సంఘం పరిష్కరిస్తుందని వివరించారు. గౌరవాధ్యక్షులుగా కందారపు మురళి, అధ్యక్షులుగా సిహెచ్ రాధాక్రిష్ణ, ప్రధాన కార్యదర్శిగా కె.జయతుంబి, కోశాధికారిగా కె.వీర రాఘవయ్య, జిల్లా కమిటీ సభ్యులుగా 15 మందిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర నాయకులు శ్రీధర్ పాల్గొన్నారు.

నేడు ఎస్వీ వ్యవసాయ కళాశాల వార్షికోత్సవం

ప్రజాశక్తి-క్యాంపస్: ఎస్వీ వ్యవసాయ కళాశాల 63వ వార్షికోత్సవం శుక్రవారం సాయంత్రం కళాశాల వేదికగా నిర్వహించనున్నట్లు కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జి. ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ విద్యార్థి వ్యవహారాల డీన్ డాక్టర్ పి.సాంబశివ రావు అధ్యక్షతన జరిగే ఈ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా ఉపకులపతి డాక్టర్ ఆర్.శారద జయలక్ష్మిదేవి, డీన్ ఆఫ్ అగ్రికల్చర్ డాక్టర్ జి.కరుణాసాగర్, కర్ణాటక రాష్ట్రం తుముకూరు జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ కెవి అశోక్, వ్యవసాయ వర్సిటీ పాలకమండలి సభ్యులు డాక్టర్ పివి.సత్య గోపాల్, హైదరాబాద్ కెనరా బ్యాంక్ జనరల్ మేనేజర్ బి.చంద్ర శేఖర్, తిరుపతి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనస్థానం సహపరిశోధన సంచాలకులు డాక్టర్ సి.రమణ ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. కళాశాల వార్షికోత్సవ సందర్భంగా కళాశాల విద్యార్థులు వివిధ సాంస్కృతిక సంగీత, నృత్య కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వివిధ రంగాల్లో స్థిరపడిన కళాశాల పూర్వ విద్యార్థులను కూడా ప్రత్యేకంగా ఆహ్వానించినట్లు కళాశాల అధికారులు వివరించారు.

నాదెండ్ల మనోహర్‌ను కలిసిన వినుత

నాదేండ్ల మనోహర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న కోట వినూత దంపతులు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: తెనాలి ఎమ్మెల్యే, జనసేన పార్టీ పీ ఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్‌ను శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జ కోటా వినుత గురువారం తెనాలిలోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలిచినందుకు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీకాళహస్తిలో జనసేన పాత్ర గురించి చర్చించారు. కష్టపడే ప్రతి ఒక్కరికి జనసేనాని పవన్ తప్పకుండా న్యాయం చేస్తారని హామీ

ఇచ్చారు. వినుత భర్త కోటా చంద్రశేఖర్ పాల్గొన్నారు.

అడ్మిషన్లు ప్రారంభం

ప్రజాశక్తి-క్యాంపస్: పద్మావతీ జూనియర్ కళాశాల అడ్మిషన్లు ప్రారంభించినట్లు గురువారం ఆ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.భువనేశ్వరిదేవి తెలిపారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్ మెరిట్ ప్రాతిపదికన ఎన్నికైనటువంటి విద్యార్థినులకు ఆయా గ్రూపులో సీటు కేటాయించడం జరిగినదన్నారు. ఈ మొదటి విడత అడ్మిషన్ ప్రక్రియ 6వ తేదీ నుంచి 8వ తేదీ వరకు నిర్వహిస్తామని వెల్లడించారు. ఎన్నికైన విద్యార్థినులకు వారి ఫోన్‌కు సందేశం చేరవేసి, ఆన్లైన్లో సెలక్షన్ జాబితా ఉంచడమైనదన్నారు. ప్రిన్సిపల్ విద్యార్థినులను తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ కళాశాల నియమ, నిబంధనలను వారికి వివరించారు. అడ్మిషన్స్ సందర్భంగా టీటీడీ కల్పించిన సౌకర్యాలకు విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం దామోదర్, వెంకటరమణ, హరీష్, ఉదయ్, హాస్టల్ వార్డెన్ డాక్టర్ స్నేహలత, డిప్యూటీ వార్డెన్స్ యామిని సుధ, డాక్టర్ ధనమ్మ, అధ్యాపకులు పాల్గొన్నారు.

17 నుంచి పద్మావతి అమ్మవారి వార్షిక తెప్పోత్సవాలు

ప్రజాశక్తి-తిరుపతి సిటీ: తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి వార్షిక తెప్పోత్సవాలు ఈ నెల 17 నుంచి 21వ తేదీ వరకు ఐదు రోజుల పాటు ఘనంగా జరుగనున్నట్లు టీటీడీ చీఫ్ పిఆర్ఓ డాక్టర్ టి.రవి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతిరోజు సాయంత్రం 6.30 గంటల నుంచి రాత్రి 7.30 గంటల వరకు అమ్మవారు పద్మసరోవరంలో తెప్పలపై విహరించి భక్తులకు దర్శనమివ్వనున్నారు. తెప్పోత్సవాల కారణంగా అమ్మవారి ఆలయంలో ఐదు రోజుల పాటు కల్యాణోత్సవం,

పౌష్టికాహారాన్ని పంపిణీ చేస్తున్న దాతలు

ఊంజల్‌సేవ, 21న లక్ష్మీ పూజను రద్దు చేశారు.

పౌష్టికాహారం పంపిణీ

ప్రజాశక్తి-గూడూరు టౌన్: పట్టణంలోని బాలాజీ నగర్‌లోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో గురువారం ఆ సంస్థ ఆధ్వర్యంలో ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు 30 మందికి పౌష్టికాహారాన్ని ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ షరీనా చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి నెల క్రమం తప్పకుండా డాక్టర్ సి.ఆర్.రెడ్డి ఆరోగ్య సంజీవని అనే కార్యక్రమం ద్వారా డాక్టర్ జనార్ధన్ రెడ్డి, డాక్టర్ రోహిణి సహకారాలతో నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్, కార్యవర్గ సభ్యులు వాకాటి రామ్మోహన్ రావు, శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, రాము, కుమార్ నాయుడు, సురేష్ రెడ్డి, నాగరాజు, శ్రీహరి, యశ్వంత్, సతీష్ పాల్గొన్నారు.

పీహెచ్‌డీ ప్రవేశ ఇంటర్వ్యూలు వాయిదా

- కన్వీనర్ ప్రొఫెసర్ దేవ ప్రసాదరాజు

ప్రజాశక్తి-క్యాంపస్: రాష్ట్రంలోని యూనివర్సిటీల్లో పిహెచ్‌డీ ప్రవేశానికి ప్రకటించిన ఇంటర్వ్యూల షెడ్యూల్ వాయిదా పడిందని కన్వీనర్ ప్రొఫెసర్ దేవ ప్రసాదరాజు వెల్లడించారు. ఈ నెల 10 నుంచి13వ తేదీ దాక పీహెచ్‌డీ ప్రవేశానికి ఇంటర్వ్యూలు నిర్వహించాలని భావించారు. అయితే, అనివార్య కారణాల వల్ల ఇంటర్వ్యూలు వాయిదా పడ్డాయి. ఇంటర్వ్యూలు ఎప్పుడు నిర్వహించేది తర్వాత ప్రకటించనున్నారు. ఈ మేరకు ఏపీ ఆర్ సెట్ 2023-24 కన్వీనర్ ప్రొఫెసర్ బి.దేవప్రసాదరాజు తెలిపారు.

తిరుపతి ప్రజలకు నా ప్రజాజీవితం అంకితం

- తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు



ప్రజాశక్తి-తిరుపతి టౌన్: తిరుపతి ప్రజల గెలుపు తన గెలుపని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. రికార్డు స్థాయి మెజార్టీతో గెలిపించిన తిరుపతి వాసులకు ముఖ్యంగా మహిళలకు, యువతకు, టీచర్లకు, ఉద్యోగులకు, కార్మికులకు, వ్యాపారస్థులు పేరుపేరునా కృతజ్ఞతలు ఆయన తెలిపారు. శ్రీవారి భక్తుడిగా ఆయన సన్నిధిలో ఎమ్మెల్యేగా గెలవడానికి పవన్ కళ్యాణ్ ఆశీస్సులు, చంద్రబాబు నాయుడు, నరేంద్ర మోదీల దయ కారణమని ఆయన తన నివాసంలో జరిగిన ప్రెస్‌మీట్‌లో చెప్పారు. తిరుపతి నియోజకవర్గం పట్ల పవన్ కళ్యాణ్‌కు ప్రత్యేక అభిమానం ఉందని పేర్కొన్నారు. తిరుపతిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు పవన్ కళ్యాణ్ ఆలోచనలకు తోడు చంద్రబాబు అనుభవం, మోదీ సహకారంతో కృషి చేయనున్నట్లు ఆయన చెప్పారు. అలాగే తిరుపతిలోని ప్రముఖుల నుంచి సలహాలు తీసుకుని వారిని తిరుపతి అభివృద్ధిలో భాగస్వామ్యం చేస్తామని స్పష్టం చేశారు. తిరుపతిలో స్థిర నివాసం ఏర్పాటు చేసుకుని ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరిస్తామని ఆరణి శ్రీనివాసులు పునరుద్ఘాటించారు. గడిచిన ఐదేళ్ళు తిరుపతి ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని ప్రస్తుతం స్వేచ్ఛావాయువులు పీలుస్తున్నారని ఆయన చెప్పారు. గత ఐదేళ్ళలో తిరుపతిలో జరిగిన అక్రమాలపై చట్టం తన పని తాను చేసుకుని పోతుందని ఆయన తెలిపారు.

బీసీల ఐక్యతతోనే కూటమికి భారీ ఆధిక్యత: జగన్నాథం

మాట్లాడుతున్న బీసీ నాయకులు

ప్రజాశక్తి - తిరుపతి(మంగళం): తిరుపతిలో ఉన్న బీసీల ఐక్యతతోనే కూటమి అభ్యర్థి ఆరని శ్రీనివాసులు అఖండ మెజారిటీతో గెలుపొందారని టీడీపీ బీసీ అనుబంధ సంఘాల నాయకులు జగన్నాథం, ఆముదాల తులసిదాస్, మనోహర్ ఆచారి స్పష్టం చేశారు. గురువారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లాడుతూ తిరుపతిలో 55శాతంకు పైగా వెనుకబడిన తరగతులకు చెందిన కులాలు సమైక్యతతో ప్రణాళికాబద్ధంగా ఎన్నికల విధుల్లో పనిచేశామని, ఆ ఫలితమే ఆరనికి మంచి మెజారిటీ వచ్చిందన్నారు. కూటమి ప్రభుత్వం కొలువు దీరిన నేపథ్యంలో బీసీలకు రక్షణ చట్టం, బీసీలకు 50ఏళ్లకే పెన్షన్, నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత వంటి అంశాలను అధిష్టానం అమలు చేయడానికి కార్యాచరణ చేస్తోందన్నారు. రాబోవు రోజుల్లో తిరుపతి అభివృద్ధికి కట్టుబడి పని చేస్తామని హామీ ఇచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో జోన్ ఫోర్ బాధ్యులు అంబూరు సింధుజ, సత్తు మధుసూదన్ యాదవ్, జ్యోతి కుమార్, అశోక్ కుమార్, రామారావు, రామచంద్ర చారి, సుబ్బు, రమేష్, రవి పాల్గొన్నారు.

సెన్సార్ సమస్యతో ఆగిన ఎలక్ట్రిక్ బస్సు

- ట్రాఫిక్‌కు అంతరాయం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి-తిరుపతి మార్గంలో ప్రయాణికులను గమ్యాలకు చేరుస్తున్న ఓ ఆర్టీసీ ఎలక్ట్రికల్ ఏసీ బస్సు గురువారం అర్ధాంతరంగా పట్టణ నడిబోడులో ఆగిపోయింది. దీంతో పట్టణంలో పెద్ద ఎత్తున ట్రాఫిక్ అంతరాయం కలిగింది. ఎలక్ట్రికల్ బస్సు తిరుపతి నుంచి శ్రీకాళహస్తికి వస్తున్న సమయంలో బస్టాండ్‌కు మరో అరకిలోమీటరులో చేరుతుందనగా పట్టణం లోని పెండ్లి మండపం సమీపంలో ఆగిపోయింది. ఎంతకీ బస్సు స్టార్ట్ కాకపోవడంతో డ్రైవర్ చేసేది లేక ప్రాయాణికులను అక్కడే దించే యాల్సి వచ్చింది. సెన్సార్ సమస్య కారణంగా బస్సు ఆగినట్లు బస్సు డ్రైవర్ తెలిపాడు. టెక్నిషియన్ వస్తే గానీ సమస్య పరిష్కారమయ్యే పరిస్థితి కనిపించలేదు. రోడ్డు నిర్మాణాలు చేస్తున్న ఓ మెగా సంస్థ టీటీడీకి ఈ ఎలక్ట్రికల్ బస్సులను అప్పగించింది. ఆ మధ్య ఈ బస్సును ఓ దొంగ దొంగలించుకుపోయిన సంగతి తెలిసిందే. అంతేకాకుండా తరచూ సాంకేతిక సమస్యలు వస్తుండడంతో తాత్కాలిక మరమ్మతులతో నడిపేందుకు డ్రైవర్లకు అవకాశం లేని పరిస్థితి ఉంది.



ముగిసిన పర్యావరణ వారోత్సవాలు

ప్రజాశక్తి-తిరుపతి సిటీ: ఏపీ పర్యావరణ నియంత్రణ మండలి తిరుపతి రీజినల్ సెంటర్ ఆధ్వర్యంలో 31 నుంచి నిర్వహించిన ప్రపంచ పర్యావరణ అవగాహన వారోత్సవాలు బుధవారం ముగిశాయి. ఈ కార్యక్రమానికి పర్యవరణ శాఖ తిరుపతి ప్రాంతీయ కార్యాలయం సీనియర్ ఇంజనీర్ నరేంద్రబాబు, ఎస్వి జూ పార్క్ క్యూరేటర్ సెల్వం, ఎస్వియూ ఎన్విరాన్మెంట్ విభాగం ప్రొఫెసర్ దామోదరం ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఆరు రోజుల పాటు విద్యార్థులకు క్విజ్జులు ఆటలు పోటీలు, చిత్రలేఖనం తదితర పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు వారి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. వారు మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యత దెబ్బతిన్నప్పుడు జరిగే విపత్తుల గురించి వివరించారు. ప్రకృతిలో లభిస్తున్న వనరులను ప్రణాళిబద్ధకంగా వాడుకోవాలని, పరిశ్రమలలో వచ్చే కాలుష్యాన్ని నియంత్రించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో శ్రీనివాస నెహ్రూ, అశోక్‌కుమార్, రామకృష్ణారెడ్డి, పద్మనాభం, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చుతాం: సుధీర్‌రెడ్డి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీలన్నీ నెరవేర్చుతామని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి అన్నారు. తన స్వగృహంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఎమ్మెల్యేగా గెలవడంతో తనకు చాలా బాధ్యత పెరిగిందన్నారు. ఎన్నికలకు మునుపు ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ తనకు గుర్తున్నాయన్నారు. ఇప్పటికే ముక్కంటి ఆలయంలో ప్రక్షాళన మొదలు పెట్టామన్నారు. ఆలయ అధికారులతో సమావేశం నిర్వహించి తగు సూచనలు చేశామని స్పష్టం చేశారు. వచ్చే రోజుల్లో తన తండ్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డిలా పాలన చేస్తామన్నారు. ఇక శ్రీకాళహస్తిలో రౌడీయిజం చేసే వారు మానుకోవాలన్నారు. రౌడీయిజం చేస్తే సహించే ప్రసక్తే లేదన్నారు. అలాంటి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆడకూతుళ్లకు ఎవరైనా ఇబ్బంది పెడితే సహించమన్నారు. పట్టణంలోని వీఎంపల్లెలో కొందరు రౌడీయిజం చేస్తున్నారనీ, అలాంటి వారు ఇకనైనా తమ తీరు మార్చుకోక పోతే తగిన శాస్తి జరుగుతుందన్నారు. ప్రమాణ స్వీకారం తరువాత అన్ని శాఖల అధికారులతో సమీక్షిస్తామన్నారు. 13న పురపాలక, 14న వ్యవసాయశాఖ, 15న నీటిపారుదల శాఖల అధికారులతో సమీక్ష ఉంటుందన్నారు. ఇలా ప్రతిశాఖ అధికారులతో సమావేశం నిర్వహించి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ పాలన గాడిలో పెడతామని ఆయన తెలిపారు. తనకు ఓటు వేసి గెలిపించిన ఓటర్లందరికీ పాదాభివందనం చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఇక నారా లోకేష్‌తో మాట్లాడి శ్రీకాళహస్తిలో టిడ్కో ఇళ్ల సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఆరు మాసాల్లోగా పార్టీలకు అతీతంగా లబ్దిదారులకు టిడ్కో ఇళ్లు అందిస్తామన్నారు.

తాటిపర్తి ఈశ్వర్ రెడ్డితో సుధీర్ రెడ్డి భేటీ

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: టీడీపీ సీనియర్ నేత తాటిపర్తి ఈశ్వర్ రెడ్డితో ఎంపేడులోని ఆయన స్వగహంలో బుధవారం రాత్రి ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి భేటీ అయ్యారు. ఆయన ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా తన విజయానికి కృషి చేసినందుకు ఈశ్వర్ రెడ్డికి సుధీర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఇక తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించారు. ఈయన వెంట కాపుగున్నేరి సింగిల్ విండో మాజీ అధ్యక్షులు తాటిపర్తి రవీంద్రనాథరెడ్డి తదితరులు ఉన్నారు.

చంద్రబాబును కలిసిన ఎమ్మెల్యే సుధీర్

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: టీడీపీ అధినేత, కాబోయే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి గురువారం మర్యాదపూర్వం కలిసి ముక్కంటి తీర్థప్రసాదాలు అందజేశారు. కాలంకారీ వస్త్రంతో ఘనంగా సత్కరించారు. శ్రీకాళహస్తి నూతన ఎమ్మెల్యేగా సుధీర్ రెడ్డి రికార్డు మెజారిటీతో గెలుపొందడంపై చంద్రబాబు అభినందించారు.

వైసిపి అక్రమాలను బయట పెడతాం: రవినాయుడు



ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న నాయకులు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): ఆధ్యాత్మిక నగరం తిరుపతిలో గత వైసీపీ ప్రభుత్వంలో జరిగిన అక్రమాలను ఆధారాలతో సహా బయటకు తీస్తామని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవినాయుడు స్పష్టం చేశారు. గురువారం తిరుపతి ప్రెస్‌క్లబ్లో ఆయన మాట్లాడారు. అరాచక ఉన్మాద పాలన నుంచి తమ ఓటు ద్వారా విముక్తి పరచిన ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ప్రజలు ఇంతగా తమ ఓటు తీర్పు చెప్పినా కూడా మాజీ ముఖ్యమంత్రి జగన్ తన నటన ఆపలేదన్నారు. తిరుమలలో ఈవో ధర్మారెడ్డి, మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి పాల్పడిన అక్రమాలపై విచారణ చేయించి వాస్తవాలను బయటపెడతామన్నారు. అదేవిధంగా అక్రమాలకు కొమ్ము కాసిన తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్, తుడా, టీటీడీ అధికారులు ఎవరిని కూడా విడిచి పెట్టమన్నారు. తిరుమల వైభవాన్ని కాపాడడానికి కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, అదే సమయంలో అరాచకాలకు పాల్పడిన వారిని శిక్షించడానికి ముందంజలో ఉంటుందని అన్నారు. అమరావతి రాజధాని నిర్మాణం జరిగి తీరుతుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో కూటమి ఉమ్మడి మేనిఫెస్టో ప్రకారం యువతకు ఉపాధి అవకాశాలు, రాష్ట్రానికి పరిశ్రమలను తీసుకురావడానికి సంసిద్ధులై పని చేస్తామని హామీ ఇచ్చారు. సమావేశంలో శ్రీనివాసులు, వాసు, సందీప్, రంజిత్ నాయుడు, శ్రీరాం బాబి, దిలీప్ రాయల్, రఫీ, లోకేష్ రాయల్, గోపి, జైచంద్ర, వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా శోభన్ బాబు జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: తొట్టంబేడు మండలం తాటిపర్తి ఎంపీటీసీ భర్త, టిడిపి సీనియర్ నేత బొల్లిపల్లి శోభన్ నాయుడు జన్మదిన వేడుకలు గురువారం ఆయన స్వగ్రామంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అభిమానుల సమక్షంలో భారీ కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. శోభన్ నాయుడుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రాజకీయ నేతగానే కాకుండా మనసున్న నేతగా ఆపదలో ఉన్న వారికి ఉదారంగా సాయం చేసే ఆయన మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలనీ, ఆయురారోగ్యాలతో జీవించాలని అభిమానులు ఆకాంక్షించారు.

చంద్రబాబును కలిసిన ఎమ్మెల్యే థామస్



ప్రజాశక్తి - వెదురు కుప్పం: తెలుగు రాష్ట్రానికి కాబోయే ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడుని తన నివాసంలో గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ వీఎం థామస్ కలిశారు. గురువారం ఆయన కుటుంబ సభ్యులతో కలిసి నారా చంద్రబాబు నాయుడిని మర్యాదపూర్వకంగా పుష్పగుచ్ఛం అందించి కలిశారు. తనపై నమ్మకంతో గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే టికెట్ ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. తెలుగుదేశం పార్టీకి, కాబోయే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి తమ కుటుంబం ఎప్పుడు రుణపడి ఉంటుందన్నారు.

విజయవాడకు శ్రీకాళహస్తి ఆలయ ఈవో..!

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: రాష్ట్రంలో ప్రభుత్వం మారింది. శ్రీకాళహస్తిలో కూడా టిడిపి అధికారంలోకి వచ్చింది. తాజాగా గెలిచిన బొజ్జల సుధీర్ రెడ్డి బుధవారం దేవస్థానం అధికారులతో సమావేశం నిర్వహించారు. ఏకపక్షంగా వ్యవహరిస్తున్న ఇద్దర్ని తీవ్రంగా మందలించారు. ఒకర్ని గోశాలకు మార్పు చేయాలని, మరొకర్ని హరితాభివృద్ధికి పంపాలని ఈవోను ఆదేశించారు. అర్ధరాత్రి కార్యాలయంలో ఫైళ్లను తనిఖీ చేసిన వారిపైన, నిబంధనలకు విరుద్ధంగా తెల్లవారుజామున 4గంటలకు ఆలయాన్ని తెరిచిన వారిపై కూడా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అవినీతి అక్రమాలకు పాల్పడిన వారిపై కూడా చర్యలు ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. దీంతో గురువారం ఉదయం నాగేశ్వరావు హడావుడిగా విజయవాడలోని దేవాదాయ శాఖ కమిషనర్ కార్యాలయానికి వెళ్లడం జరిగిందని సమాచారం. ఆలయ పరిపాలన వ్యవహారాలపై వచ్చిన ఫిర్యాదులను గురించి వివరించడానికి వెళ్ళారా..? లేదా ఈ నెల చివర్లో ఉద్యోగ విరమణ చేస్తున్నందున తన వివరాలను తెలుసుకోవడానికి వెళ్లారా అనేది చర్చణీయాంసమైంది.

'రమణమ్మ కుటుంబాన్ని ఆదుకుంటాం'



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: తొట్టంబేడు మండలంలోని ఇనగలూరు యానాది కాలనీకి చెందిన రమణమ్మ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని టీడీపీ తొట్టంబేడు మండల అధ్యక్షులు గాలి మురళీ నాయుడు హామీ ఇచ్చారు. పక్షవాతంతో బాధపడు తున్న రమణమ్మను గురువారం మురళీ నాయుడు పరామర్శించారు. రమణమ్మకు ఆరోగ్యశ్రీ అందక పోవడం, వైసీపీ ప్రభుత్వంలో ఆమె భర్తకు పింఛన్ తీసేయడంపై ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా తాగునీటి సరఫరా ఆపేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే తాగునీటి సరఫరాను పునరుద్ధరించి, రమణమ్మ భర్త గురవయ్యకు పింఛన్ మంజూరు చేసేందుకు దరఖాస్తు చెయ్యాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. రమణమ్మ వైద్యంపై ఎమ్మెల్యే సుధీర్ రెడ్డితో మాట్లాడి సాయం చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గౌరి శంకర్, జగదీశ్, కస్తూరయ్య పాల్గొన్నారు.

కామాక్షి అమ్మవారి ఆలయ చైర్మన్ రాజీనామా

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: పుత్తూరులోని శ్రీ కామాక్షి స మేత సదాశివేశ్వర స్వామి వారి ఆలయ చైర్మన్ రమేష్ బాబు గురువారం తన పదవికి రాజీనామా చేశారు. అతనితోపాటు ఆలయ కమిటీ సభ్యులు బాబు, ఎంఆర్ సుందరం, రమేష్, జయలక్ష్మి, భరణిలు కూడా రాజీనామా పత్రాన్ని ఆలయ ఈవోకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 4న వెలువడిన ఎన్నికల ఫలితాల్లో వైసీపీ ప్రభుత్వం ఓడిపోవడంతో నైతిక బాధ్యత వహిస్తూ చైర్మన్, కమిటీ సభ్యులుగా తాము రాజీనామా చేస్తున్నామన్నారు. తమ రాజీనామాని ఆమోదించాల్సిందిగా వారు కోరారు.

IN THE COURT OF PRINCIPAL JUNIOR CIVIL JUDGE (JUNIOR DIVISION) SRIKALAHASTHI
O. S. NO. 394 / 2022

Between:
Dr. A. Singarachari and others ....Plaintiffs/వాదులు

And
T. Yasoda and 10 others .....Defendants/ప్రతివాదులు

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తి నిమిత్తమై నా క్లయింట్స్ / వాదులు అయిన డా॥ ఎ. సింగరాచారి వగైరాలు తరపున ప్రతివాదులైన వై. యశోద వగైరాలపై పై కనపరచిన కోర్టులో పై దావా దాఖలు చేసి యున్నారు. అందునిమిత్తము 6వ ప్రతివాది అయిన సప్రం నాగరత్నమ్మ, భర్త లేట్ మునస్వామి, డోర్ నెం. 10-181-1, సాలిపేట, శ్రీకాళహస్తి టవున్ యందు గల వారికి సదరు దావా సమ్మన్లు మరియు సప్రం నాగరత్నమ్మకు అందు నిమిత్తము (1) I.A.No.1055/2022, (2) I.A.No.1440/2022 (3) I.A.No.459/2023 నంబర్లు గల పిటిషన్లకు సంబంధించి నోటీసులు సదరు 6వ ప్రతివాదికి కోర్టు ద్వారా మరియు పోస్టు ద్వారా పంపించినందున సదరు 6వ ప్రతివాది సప్రం నాగరత్నమ్మ చనిపోయినదని తెలిసినది. కాబట్టి సదరు 6వ ప్రతివాది సప్రం నాగరత్నమ్మకు వారసులు ఎవరన్నది తెలియలేనందున సదరు కోర్టు వారు substituted service of notice నిమిత్తం ఈ బహిరంగ ప్రకటన ద్వారా యావన్మందికి తెలియజేయడమైనది.

కావున చనిపోయిన సదరు 6వ ప్రతివాది సప్రం నాగరత్నమ్మకు వారసులు ఎవరైననూ వున్నయెడల 19-06-2024వ తేది ఉదయం 10.30 గంటలకు సదరు కోర్టు వారి ఎదుట హాజరై తమ యొక్క ఆక్షేపణలను తెలుపుకొనవచ్చును. లేని ఎడల వారి పరోక్షమున సదరు దావాను తీర్మానించడును.

SCHEDULE

Tirupati District (Previously Chittoor District), Sri Balaji Registration District, Srikalahasti Sub-District, Srikalahasti Town, Bahadurpet, Brahmana Veedhi, Padma Salipeta, S.No.276/8, Vacant site (Old Assessment No. 931 & 954, New Assessment Nos.1401 & 1419) which is part and parcel of house property bearing Door Nos. 10-385, 10-386 & 10-387.
1st Measurement :- East to West 38 feet and North to South 90 feet,
2nd Measurement :- East to West 24.9 feet North to South 44 feet
Bounded by :-
East :- House property of Thangella Rangaiah Setty, now the property of C.S. Khader Bee & Manikampa
West :- Palintiffs' House bearing D.No.10-387 and part of peradu
North :- site of plaintiffs un-authorisedly occupied by Srikalahasti Municipality for laying the road.
South :- Municipal Road (Raaja Veedhi)

ఇట్లు
E. Prabhakara Reedy, B.A., B.L., Advocate, Srikalahasti.

విజేతలకు అభిమానుల శుభాకాంక్షలు



గాలి భాను నివాసంలో

ప్రజాశక్తి-పుత్తూరుటౌన్: అఖండ మెజారిటీతో గెలుపొందిన నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్‌ను పలువురు దుశ్శాలువలతో సత్కరించారు. అత్యధిక మెజారిటీతో గెలవడంపై ఆనందంగా ఉందని, గాలి భానుకు శుభాకాంక్షలు తెలిపారు. పుత్తూరు పట్టణ అధ్యక్షులు జీవరత్నం నాయుడు, లక్ష్మి, గోపీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపి విజయోత్సవ సంబరాలు

గూడూరులో పాశిం సునీల్‌ఉమార్

ప్రజాశక్తి-గూడూరు టౌన్: ఎన్నికల ఫలితాలలో అధిక ఓట్లతో గెలుపొందిన నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పాశిం సునీల్ కుమార్‌ని గూడూరు పట్టణం అశోక్ నగర్‌లోని వారి స్వగృహం వద్ద నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ తనను ఇంత ఆదరించి అధిక ఓట్లతో గెలిపించిన నియోజకవర్గ ప్రజానీకానికి ఋణపడి ఉంటానని అన్నారు. కష్టాలు తెలిసిన వాడిగా, లోకల్‌గా నన్ను ఇంత ఆదరించిన అందరి అభిమానానికి కృతజ్ఞతుడుని అని పేర్కొన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్క కార్యకర్త, నాయకులకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. చేసిన మేలు మరువలేనిదని, అందరం కలసి పనిచేద్దాం, నియోజకవర్గంను మరింత అభివృద్ధి చేసుకుందాం అని పిలుపునిచ్చారు.

నాయుడుపేట: సూళ్లూరుపేట ఎమ్మెల్యేగా విజయం సాధించిన నెలవల విజయశ్రీని నాయుడుపేట మున్సిపల్ మాజీ చైర్మన్ మైలారి శోభారాణి, రాజశేఖర్ దంపతులు గురువారం ఆమె స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి,



సూళూరుపేటలో నెలవల విజయశ్రీ

దుశ్శాలువలతో సత్కరించారు. వారు మాట్లాడుతూ సూళ్లూరుపేట నియోజకవర్గ చరిత్రను తిరగరాస్తూ అతిచిన్న వయసు లోనే భారీ మెజార్టీతో గెలుపొంది సూళ్లూరుపేట తొలి మహిళ ఎమ్మెల్యేగా ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

ఉమ్మడి కూటమి నేతలకు శ్రీసిటీ ఎండీ శుభాకాంక్షలు

ప్రజాశక్తి-సత్యవేడు: ఎన్నికలలో ఘన విజయం సాధించిన టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పురందేశ్వరికి శ్రీసిటీ ఎండీ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కూటమి నేతల నాయకత్వంపై ప్రజల విశ్వానికి ఇది ప్రతీకగా ఆయన పేర్కొన్నారు. నూతన ప్రభుత్వం చక్కని ప్రణాళికతో రాష్ట్ర పారిశ్రామికవృద్ధికి మరింత తోడ్పాటు అందిస్తారన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

నాయుడుపేట: సుళ్లరుపేట నియోజకవర్గ నాయుడుపేటలో టీడీపీ ఆవిర్భావం నుంచి నాయుడుపేట చుట్టుపక్కల మండలాల్లో ఆ పార్టీలోని నాయకులకు, కార్యకర్తలకు అండగా ఉంటూ వచ్చింది మల్లెమాల రాఘవ రెడ్డి ఫ్యామిలీ. రాఘవరెడ్డి కుమార్తె గూడూరు రఘునాథరెడ్డి సతీమణి నాయుడుపేట మాజీ సర్పంచ్ గూడూరు ప్రభావతమ్మను తిరుపతి జిల్లా తెలుగు మహిళ ఉపాధ్యక్షురాలు చెందేటి సుజాతమ్మ ఆధ్వర్యంలో తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడు అవధానం సుధీర్, మండల మహిళా అధ్యక్షురాలు సంపూర్ణమ్మ, మేనకూరు గ్రామ వైస్ సర్పంచ్ ఆడేరు సురేష్ పార్టీ నాయకులు చక్రి, అయ్యప్ప తదితరులు కలిసి ఘనంగా సన్మానించారు.

ప్రభావతమ్మను సన్మానిస్తున్న నేతలు

పోలీసుల నిర్లక్ష్యంతోనే రౌడీ మూకలు సెక్యూరిటీపై దాడులు

- తక్షణమే అరెస్టు చేయాలి

- సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి డిమాండ్

ప్రజాశక్తి-తిరుపతి సిటీ: ఓటేరు హైవే రోడ్డు గుజిరి షాప్‌లో పనిచేసే సెక్యూరిటీని చంపడానికి ప్రయత్నం చేసిన రౌడీలను తక్షణమే అరెస్టు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి డిమాండ్ చేశారు. గురువారం సిపిఐ నాయకులు ఓటేరు హైవే వద్ద దాడి జరిగిన సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఐ మురళి మాట్లాడుతూ అల్లాబాషా నాలుగు సంవత్సరాలుగా రేకుల షెడ్డును బాడుకకు తీసుకొని గుజిరీ వ్యాపారం చేసుకుంటూ భరత్ అనే అబ్బాయిని ఆ షాపులో సెక్యూరిటీగా పెట్టుకుని జీవనం సాగిస్తున్నారని, ఆస్తి కోసం గుజిరి వ్యాపారస్తుడికి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా, నెల క్రితం తేజస్ నాయుడు అనే అతను రౌడీలను తీసుకొని వచ్చి అర్ధరాత్రిలో గుజిరి షాపుపై పెట్రోల్ పోసి అగ్గి పెట్టారన్నారు. అక్కడ ఉన్న బండ్లు కూడా కాలిపోయాయని అన్నారు. నెల క్రితం ఎంఆర్ పల్లి పోలీస్‌స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదు కావడంతో ఇంతవరకు అతనిని అరెస్టు చేయలేదని వాపోయారు. ఎన్నికల రిజల్ట్స్ రోజు అర్ధరాత్రిలో 15మంది కత్తులు ఇనుప రాడ్లు తీసుకొని వచ్చి అక్కడ ఉన్న సెక్యూరిటీ గార్డు, అక్కడ పనిచేసే ఒక పెద్ద అయినపై దాడి చేసి, ఇన్నోవా కారులో ఎత్తుకొని వెళ్లి భరత్‌ను తీవ్రంగా గాయపరిచి, గాజుల మండలం ఏరియాలో వదిలి వెళ్లి గుజిరి షాపును ధ్వంసం చేశారని తెలిపారు. దాడి చేసిన వారిని తక్షణమే అరెస్టు చేయాలని లేకపోతే సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ప్రభుత్వం మారినా దాడులు మాత్రం ఆగలేదని తెలిపారు. పోలీసులు అండదండలతోనే ఇలాంటి దాడులకు రౌడీ మూకలు తెగబడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి జల్లా విశ్వనాథ్, జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య, కె.రాధాకృష్ణ, నగర కార్యవర్గ సభ్యులు పద్మనాభరెడ్డి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.